సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి

- ఖాళీ జాగాను క్రీడా మైదానానికి ఉపయోగించాలి
- ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశం
- జగ్జీవన్ రామ్ కాలనీలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పర్యటన

కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జగ్జీవన్ రామ్‌నగర్ కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని జగ్జీవన్ రామ్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా మైదానం వెనుక భాగంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ స్థలాన్ని ఎందుకు ఉపయోగించుకోవడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. వెంటనే ఈ భూమిని చదును చేసి జిల్లా క్రీడా మైదానానికి కేటాయించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. క్రీడా మైదానానికి కేటాయించిన ఈ భూమిలో క్రీడాకారులకు రూమ్‌లు నిర్మిద్దామని ఆయన చెప్పారు. ఈ భూమి చదును చేసిన వెంటనే అందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రణాళికలు సిద్ధంచేసి పంపిస్తానని ఆయన చెప్పారు. అనంతరం జగ్జీవన్‌రామ్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే స్వయంగా ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో అత్యవసరమైన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు, అలాగే కాలనీలో ఉన్న కమ్యూనిటీ హాల్‌పై భాగంలో కాలనీలో ఉన్న విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించు కొనుటకు షెడ్ నిర్మాణానికి ఎస్టిమేట్స్ తయారు చేయాలని కమీషనర్‌ను ఆయన ఆదేశించారు. ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లాలో భూ భారతి కార్యక్రమలు జరుగుతున్నందున సోమవారం రోజు జరిగే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులకు, ప్రజలకు సమాచార నిమిత్తం తెలిపారు. ప్రతి ఒక్కరు విషయాన్ని గమనించగలరు.

ఇసుక మాఫియా.. వీరి అక్రమ దందాకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది.. మేము తలచుకుంటే ఎక్కడి నుంచైనా ఇసుక అక్రమ దందా చేయగలం.. మమ్మల్ని అడ్డుకునే వారు ఎవరం టూ బీరాలు పలుకుతున్నారు.. వీరికి సంబంధిత మైనింగ్ అధికారులతో పాటు రెవెన్యూ, పోలీసు అధికారుల అండదండలు ఉండటం.. వీరికి స్థానిక ఓ ప్రధాన పత్రిక విలేకరి పాత్ర తోడవటం గమనార్హం. ఈ విలేకరికి సంబంధించిన సోదరుడు పారుగు రాష్ట్ర సరిహద్దు నుంచి ఈ ఇసుక అక్రమ దందా నడుపుతున్నట్లు సమాచారం. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరులోని సింగవరం తుంగభద్ర నది అడ్డా గా ఈ ఇసుక అక్రమ దందాకు తెరలేపారు. ఇక్కడి నుంచి వందలకొద్దీ ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా ఆంధ్రప్రదేశ్ కు తరలిస్తున్నారు. రాత్రి మొదలు తెల్లవారు జాము దాకా ఈ ఇసుక అక్రమ దందా నడిపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ.. తమ జేబులు నింపుకుంటున్నారు. ఈ ఇసుక మాఫియాకు కళ్లెం వేయాల్సిన వారే అండగా ఉంటుండటంతో వారి ఆగడాలు మరీ మితిమీరిపో తున్నదని పలువురు విమర్శిస్తున్నారు.. పగులు తున్న పైపులు కాగా, సింగవరం గ్రామ పరిసరాలలో వేసుకునే పంటలకు తుంగభద్ర నది నీరే ప్రధాన ఆధారం. రైతులు పండిస్తు న్న పంటలకు నీటి కోసమని తుంగభద్ర నది ఒడ్డు నుంచి లోపల కు పైపులు వేసుకున్నారు. అయితే , ఈ ఇసుక మాఫియా తరలిస్తున్న ట్రాక్టర్ల ద్వారా వాటిని ధ్వంసం చేస్తుండటంతో రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది.



ఇసుక తోడేయడంతో ఎర్రడ్డ గుంతలు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఇసుకాసురులు

- తెలంగాణ టు ఆంధ్రకు అక్రమ దందా
- వందలకొద్ది ట్రాక్టర్ల ఇసుక తరలింపు
- రాత్రి మొదలు తెల్లవారుజాము దాకా రవాణా
- ఇసుక మాఫియాకు రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారుల అండా దండ
- వీరికి తోడు స్థానిక ఓ ప్రధాన పత్రిక పాత్రికేయుడి పాత్ర
- సింగవరంలోని తుంగభద్ర నది అడ్డాగా మాఫియా ఆగడాలు..

అలంపూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: అసలే కరువు కాలం.. ఆపై వర్షాభావంతో పంటలను కాపాడుకునేందుకు నదిలో పైపులు వేసుకుంటే వాటిని ధ్వంసం చేస్తుండటం కర్షకునికి కంటి మీద కును కు లేకుండా పోతోంది. ఇసుక అక్రమ దందాను అ డ్డుకుందామంటే మాఫియా బెదిరింపులతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతులు మదన పడుతున్నారు. ఇలా వీరి ఆగ డాలతో ఇటు భూగర్భ జలాలు ఇంకిపో తుండ గా.. రైతుల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.. దీనికి తోడు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోన్నా సంబంధిత అధికారులకు పట్టింపు లేకుండా - మిగతా 2లో..

సింగవరం తుంగభద్ర నదిలో ఇసుక తోడేస్తున్న దృశ్యం

రాత్రిపూట ఇసుక తరలిస్తున్నారు

అలంపూర్ మండల పరిధి లోని సింగవరం గ్రామ సమీపంలోని ఉన్న తెలంగాణకు సంబం ధించిన తీసుకొని పూడూ రు గ్రామానికి చెందిన ఒక మాఫియా నాయకుడు తెలంగాణ రాష్ట్రమైన జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల కేంద్రంలోని కొంతమంది వ్యక్తులతో కుమ్మక్కై ప్రతిరోజు రాత్రి 40 నుండి 50 ట్రాక్టర్లతో వందలాది ట్రిపులను అక్రమంగా తరలిస్తున్నారు. పంట పొలాలకు వేసిన దౌర్జన్యంగా చూసుకుని తరలిస్తున్నారు. పోలీస్ రెవెన్యూ మైనింగ్ అధికారులు స్పందించి అట్టి వారిపై చర్యలు తీసుకోవాలి.

సింగవరం రైతు రాధాకృష్ణ

నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటాం

అలంపూర్ మండ ల పరిధిలోని సింగవరం గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు అనే సమాచారం ఉండడంతో ప్రతిరోజు ఇద్దరూ కానిస్టేబుల్‌ను అక్కడ నిఘా ఏర్పాటు చేశాం. ఇంకా కానిస్టేబుల్ సిబ్బందిని అక్కడ ఏర్పాటు చేసి ఎలాంటి అక్రమ ఇసుక తరలకుండా చర్యలు తీసుకుంటాం.

అలంపూర్ సీఐ రవిబాబు

గాలివాన బీభత్సం రైతన్నకు తీరని నష్టం

గాలివాన బీభత్సంతో నిరాశ్రయులైన కుటుంబం

భారీ వర్షానికి తడిసిన మొక్కజొన్న, వరి దాన్యం

బిజినేపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త: మండలంలో ఆదివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. భారీ ఈదురు గాలులతో కురిసిన వర్షం రైతన్నకు తీరని నష్టాన్ని మిగిల్చింది. కళ్ళల్లో ఆరబోసిన మొక్కజొన్న వరి దాన్యం వర్షానికి తడిసింది. పాలెం మహదేవుని పేట్ బిజినపల్లి ఖానాపూర్ గ్రామాల్లో మొక్కజొన్న వరి పంటలు నేలకొరిగాయి. వీచిన భారీ ఈదురు గాలులతో రేకు డబ్బాలు, పూరి గుడిసెలు, రేకుల చెట్లు గాలికి ఎగిరిపోయి నిరాశ్రయులు అయ్యారు. ప్రధాన రహదారులపై పెద్దపెద్ద చెట్లు నేలకు ఒరగడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి గ్రామాలు అంధకారంలో మగ్గాయి.

గాలి వాన బీభత్సం

ప్రధాన రహదారిపై నేలకొరిగిన వృక్షాలు

ఉప్పునుంతల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : అచ్చంపేట నియోజకవర్గంలో ఆదివారం మధ్యాహ్నం గాలివాన బీభత్సంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. నల్లమల్ల ప్రాంతమైన అమ్రాబాద్, అచ్చంపేట, ఉప్పునుంతల మండలంలో గాలి, వాన బీభత్సంతో అచ్చంపేట మండలంలోని పుల్జాల, హాజీ పూర్, అమ్రాబాద్ మండలం కేంద్రంలో, అచ్చంపేటలో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి నెలకొరిగి పోయాయి. దీంతో గ్రామాలలో విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారులు వెను వెంటనే స్పందించి చెట్లను తొలగించి విద్యుత్తు అంతరాయం లేకుం డా సరిచేశారు. ఉప్పునుంతల కేంద్రం, వెల్జార్, పెనిమెళ్ళ, లత్తిపూర్ గ్రామాల్లో గాలివాన వచ్చింది. అమ్రాబాద్ మండలంలో మాధవానిపల్లి, బికే ఉప్పునుంతల, తిరుమలాపూర్, అమ్రాబాద్, మచారం, మొలక మామిడి, మన్ననూరు గ్రామాలలో తదితర గ్రామాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం పడింది

అచ్చంపేట మండలంలో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు చెట్లను తొలగిస్తున్న దృశ్యం

ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

మానవపాడులో కురుస్తున్న వర్షం

మానవపాడు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : అలంపూర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తారు నుంచి మొదలైన వర్షం సుమారు గంటపైగా వాన కురిసింది. బలమైన ఈదురు గాలులతో అక్కడక్కడ చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో విద్యుత్తికి అంతరాయం ఏర్పడింది. సాయంత్రం కురిసిన వర్షానికి మిర్చి, పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కల్లాల్లో ఆరబోసిన మిర్చి పంటను కాపాడుకునేందుకు రైతులు మిర్చి పంటపై టార్పాలిన్ కవర్లు కప్పారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిన కాంగ్రెస్

- గత పదేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొన్న ఉపాధ్యాయులు
- నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫరు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను శాలువా పూలమాలలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే

నరసింహ, శివలు ఏర్పాటు చేసుకున్న గ్రామీణ ఫుడ్స్ దుకాణ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఇందులో భాగంగానే ఉపాధ్యాయుల ప్రమోషన్లను, ట్రాన్స్ఫర్లను చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వనపర్తి పట్టణం కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిహెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్లను ట్రాన్స్ ఫర్లను పారదర్శకంగా చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. నేడు పదవి విరమణ పొందే విష్ణువర్ధన్ రెడ్డి సైతం జిహెచ్ఎంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చికే ప్రమోట్ అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను శాలువా పూలమాలలతో సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పకుండా ఉంటుందని పదవి విరమణ తర్వాత ఉన్న శేషు జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేయాలని ఆయన

యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి....

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఉన్నత చదువులతో పాటు ఉపాధి అవకాశాలపై యువత దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నతంగా రాణిస్తారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి పట్టణం 28వ వార్డు ఆర్డిఒ కార్యాలయం సమీపంలో యువకులు నరసింహస్వామి, శివలు ఏర్పాటు చేసుకున్న గ్రామీణ ఫుడ్స్ దుకాణ ప్రారంభ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి పై దృష్టి సారించి ఇలాంటి వ్యాపార సముదాయలను ఏర్పాటు చేసుకునే యువకుల భవిష్యత్తు బాగుంటుందని గ్రామీణ ఫుడ్స్ దుకాణం ఏర్పాటు చేసుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు.యువకులు చెడు మార్గంలో వెళ్లకుండా ఉన్నత మార్గాలను అనుసరించి కుటుంబాలకు తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అధైర్యం వద్దు..

తడిసిన ప్రతి గింజను కొంటాం

అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ఎక్కడైనా వరి ధాన్యం తడిసిన అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొంటామని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పెద్దమందడి, ఖిల్లా ఘణపురం మండలాల్లోని పలు గ్రామాలలో అకాల వర్షానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో స్పందించిన ఆయన ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నదాతలకు భరోసా కల్పించారు.

కూలీల కొరత... నిలిచిన ధాన్యం కొనుగోలు

చిన్నచింతకుంట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ఆరుగాలం కష్టించి పండించిన పంట కోత కోసి వరి ధాన్యాన్ని కల్లాలలో ఉంచిన రైతన్న వరి ధాన్యాన్ని తూకం చేసే కూలీలు లేక వరి కొనుగోలు నిలిచిపోయాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, ఈదురు గాలులతో రైతన్న అష్ట కష్టాలు పడుతున్నాడు. ఈ తరుణంలో కల్లాలలో ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులు చూడాలని రైతన్న కోరుతున్నాడు. ప్రతిరోజు సాయంత్రం అయిందంటే చాలు ఆకాశం మబ్బులుగా మారి ఈదురు గాలులతో రైతు తమ వరి ధాన్యం కుప్పలపై ప్లాస్టిక్ కవర్లు కప్పుతున్నా ఈదురుగాలులతో ప్లాస్టిక్ కవర్లు ఎగిరిపోతున్నాయి. మూడు రోజుల క్రితం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించిన ఇప్పటికీ వరి ధాన్యం కొనుగోలు తూకాలకు నోచుకోలేదని రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వరి ధాన్యాన్ని తూకం చేసే కూలీలను రప్పించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మా ఇబ్బందులను తొలగించాలని రైతన్న కోరుతున్నాడు.

కొనుగోలు నిలిచిపోవడంతో కల్లాలలో వరి ధాన్యం

ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

మక్తల్ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అకస్మాత్తుగా సందర్శించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగుల వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి వారి వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. తరువాత ఆస్పత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి ఆస్పత్రికి కావల్సిన అన్ని సదుపాయాలు గురించి సంబంధిత డాక్టర్లతో మాట్లాడుతూ, ఆస్పత్రికి వచ్చే పేషంట్ల పట్ల నిర్లక్షం వహించకుండా సరైన వైద్యం అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పట్టణ అధ్యక్షులు రవికుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్ గుప్తా, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో హాజరు పట్టికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలో కుర్మ కులదైవమైన బీరప్ప ఆలయ నిర్మాణానికి ఆదివారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ రూ.1 లక్షను ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని నాణ్యతగా త్వరగతిగా నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు ఆలయ నిర్మాణానికి సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్‌ను ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిందం కృష్ణయ్య కుర్మ, తంబాలు కుర్మ, నంబు చిన్న వెంకటయ్య కుర్మ, జంగయ్య కుర్మ, రాములు కుర్మ, కుమార్ కుర్మ, జంగయ్య కుర్మ, కుమార్ కుర్మ, జంగయ్య కుర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం అందజేస్తున్న దృశ్యం

ఉన్నత స్థానాలను అధిరోహించాలి

అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. చంద్రకిరణ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీలో యూనివర్సిటీ పీజీ కాలేజీలో సెమినార్ హాల్లో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు 4వ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా.చంద్రకిరణ్ హాజరై, మాట్లాడుతూ కెమిస్ట్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,రీసెర్చ్‌ను కెరీర్‌గా ఎంచుకోవాలని, అందరికంటే భిన్నంగా ఆలోచించి, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని,గొప్ప శాస్త్రవేత్తలుగా సమాజానికి సేవ చెయ్యాలని,నీ బలమే నీకు ఆయుధమని అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డా. రవికుమార్, రామ్మోహన్, డా. శ్రీధర్ రెడ్డి, డా. సిద్దరామ గౌడ్, డా.రామరాజు, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.రవికాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్యాపకులతో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విద్యార్థులు

22న భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

ఇటిక్యాల తహసీల్దార్ వీరభద్రప్ప

ఇటిక్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ధరణి పోర్టల్ స్థానంలో తెచ్చిన 2025 భూభారతి ఆర్ఓఆర్ హక్కుల రికార్డును ప్రభుత్వం ప్రవేశ పెడుతుండగా ఈ చట్టం పై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 22వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తాహసిల్దార్ వీరభద్రప్ప తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్. జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు భూభారతి కొత్త చట్టంపై పూర్తిగా రైతులు, ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై చట్టంపై తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అలాగే భూ సమస్యలు ఉన్న రైతులు కూడా హాజరై అధికారుల దృష్టికి చెప్పుకునే అవకాశం ఉంటుందని ఈ సదస్సుకు హాజరు కావాలని ఇటిక్యాల తహసిల్దార్ వీరభద్రప్ప తెలిపారు.

నల్లచెరువులో గుర్తుతెలియని శవం లభ్యం

వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : వనపర్తి పట్టణం శివారులో ఉన్న నల్ల చెరువులో ఒక గుర్తు తెలియని మగ మనిషి శవము లభించిందని పట్టణ ఎస్సై హరిప్రసాద్ ఒక ప్రకటనలు తెలిపారు. శవము వయస్సు దాదాపు 35 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉంటుందని చేతికి వున్న దారాలను బట్టి హిందువు అని మెసేజ్ తెలిపారు. శవము దాదాపు మూడు నాలుగు రోజుల కిందట చెరువులో పడి ఉంటుందని మృతిచెందిన వ్యక్తి శరీరంపై గోధుమ కలర్ ఫుల్ షర్టు పై నలుపు గీతలు, నీలం రంగు షాట్ ధరించి ఉన్నాడని ఎవరైనా శవాన్ని గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు. 8712670612 9492170752 సెల్ నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

లక్ష్మి ఎలక్ట్రానిక్స్ శాపును ప్రారంభించిన డీకే స్నిగ్ధ రెడ్డి

గద్వాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : గద్వాల పట్టణంలోని గాంధీ చౌక్ ఆంధ్రబ్యాంక్ ఎదురుగా ఉన్న లక్ష్మి ఎలక్ట్రానిక్స్ నూతన షాప్ ను బిజెపి రాష్ట్ర యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డికె స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందించాలని షాప్ యజమాని రజక నరసింహులు కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్కోటే, జిల్లా బిజెపిఎం అధ్యక్షుడు మిర్జపురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజెపి నాయకులు ఢిల్లీ వాలా క్రిష్ణ, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ,తదితరులు ఉన్నారు.

పెబ్బేర్‌లో ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

పెబ్బేరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు పట్టణంలోని మిట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కటింగ్, పండ్ల పంపిణీ ఘనంగా నిర్వహించారు. చరిత్రలో నిలిచిపోయేలా, భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడు, నిత్య కృషివలడు, అలుపెరుగని పోరాట యోధుడు, ప్రజల మనిషి, అభివృద్ధి ప్రదాత, సంపద సృష్టి కర్త, అలాంటి మేధావి జన్మదిన వేడుకలు పెబ్బేరులో జరుపుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి బాలరాజు, నాగేంద్రం యాదవ్, గోల్డ్ బాలస్వామి, పరుశురాం, ఎల్లస్వామి, రాఘవేందర్ గౌడ్, నాగరాజు, అఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటే అందుకే ఎమ్మెల్సీ ఎన్నికకు దూరం

బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ

నారాయణపేటటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని అందుకే హైద్రాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నాయని బిజెపి రాష్ట్రసీనియర్‌నేత నాగురావు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని, కాదు కాదు కాంగ్రెస్,బిజెపి ఒక్కటే నని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పదే పదే విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. హైద్రా బాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ గెలుపుకు సహకరిస్తున్నాయని అన్నారు. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ఫెవికాల్ బంధాన్ని నిరూపిస్తున్నదని అన్నారు. ఇదే కాకుండా ఇంతకు ముందు అనేక సంధర్భాల్లో ఆ పార్టీల రంగు బట్టబయలు అయిందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని ఆరెండు పార్టీల ముఖ్య నాయకులు ఒకే వేదిక పెంచుకోవడమే నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ చెన్నై ఐటీసీ చోళ హోటల్లో భేటీ కావడం ప్రజలు గుర్తుంచు కోవాలని అన్నారు. వీరిద్దరితో పాటు తమిళనాడు సీఎం స్టాలిన్,కేరళ సీఎం పినారయి విజయన్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ పంజాబ్ ఆప్ నేత ఉన్నారని అన్నారని వీరంతా దేశం కోసం ప్రజల కోసం పని చేస్తున్న బిజెపిని అడ్డుకోవాలని పని చేస్తున్నాయన్నారు. ప్రజలు వాస్తవాన్ని గుర్తించి ఆయా పార్టీలకు తగిన బుద్ది చెప్పాలని కోరారు.

ఇసుకాసురులు

మొదటి పేజీ తరువాయి భాగం..

ఉంది.

మాఫియాకు మైనింగ్, పోలీస్,రెవెన్యూ అండదండలు ...

అలంపూర్ మండల పరిధిలోని సింగవరం గ్రామ సమీపంలో తుంగభద్ర నదిలో గత పది రోజుల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా పూడూరు గ్రామానికి చెందిన ఓ మాఫియా నాయకుడు తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది మాఫియా నాయకులతో చేతులు కలిపి ప్రతిరోజు రాత్రి ఏడు గంటల నుండి తెల్లవారు జామున 5 గంటల వరకు దాదాపు వందలాది టాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వీరికి పోలీసు రెవెన్యూ మైనింగ్ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల కేంద్రంలోని మారుమూల గ్రామానికి చెందిన నాయకుడు మరియు ఓ ప్రధాన పత్రిక విలేకరి అండదండలు ఉన్నాయని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ఓ ప్రధాన పత్రిక విలేఖరి కొంతమందికి ఫోన్లు చేసి మా అన్న ఇసుక మాఫియా నడిపిస్తున్నాడు మీరు ఎలాంటి ఇబ్బందులు కలుగజేయవద్దని సంబంధిత ప్రధాన విలేకరులకు ఫోన్ చేసి భయపడి స్తున్నాడని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పోలీస్ శాఖ రెవిన్యూ మైనింగ్ అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. జేబులు నింపుకొని మాఫియా నాయకులు ఇచ్చే అమ్యామ్యాలకు అలవాటు పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక మాఫియా ఎక్కడ జరుగుతున్న అట్టి మాఫియా పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను తుంగలో తొక్కిన జోగులాంబ గద్వాల జిల్లా వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నదిలో ఇసుక తోడేస్తున్న దృశ్యం

ఇసుక తోడేయడంతో ఏర్పడిన గుంతలు

విద్యార్థులు కష్టపడి చదువు కోవాలి

పేద విద్యార్థినీలకు 44 సైకిల్లు పంపిణీ చేసిన జిల్లా న్యాయ మూర్తి

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి

గద్వాల, ఏప్రిల్ 20,ప్రభాత వార్త: విద్యార్థులు విద్యార్థినిలు ఇష్టంతో కష్ట పడి చదివి తమ తాము ఉన్నత స్థానంలో స్థిరపడాలని, జిల్లా న్యాయ మూర్తి కే. కుశ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవిలు అన్నారు. అలాగే మీ తల్లి, తండ్రికి, ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. శనివారం 44 మంది పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. సోషల్ వెల్ఫేర్ బాలుర, బాలికల, ప్రభుత్వ, ప్రైవేట్ పాటశాలలో చదువుకుంటున్న విద్యార్థుల ఆర్థిక స్థితి గతులు, వారు చదువు తున్న తీరుపై పరిశీలన చేయగా చాలా మంది పేదవారు రవాణా సౌకర్యం లేక ఈ ప్రాంతంలో విద్యకు దూరం అవుతున్నారని గమనించి విద్యను మధ్యలో చదువును మానేస్తున్నారని గుర్తించి సైకిల్స్ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలు, హాస్టల్స్ తిరిగి ఆహార పదార్థాలను పాఠశాలలను తనిఖీ చేసినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితాదేవి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించామన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించామన్నారు పాఠశాల ఆవరణలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. గంట కవితాదేవి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మెలగాలని బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనాలు చేశినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని వాటిని చేరుకునేందుకు పట్టుదలతో చదవాలని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఏవైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి టి. లక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్‌వీహెచ్ పూజిత, అలంపూర్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింహులు, ఉపాధ్యక్షులు ఖాజా మొయినుద్దీన్, కార్యదర్శి జయసింహా రెడ్డి, బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు, మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, న్యాయవాదులు, మనోహర్, రాజశేఖర్‌రెడ్డి, పూజారి శ్రీధర్, ఆదిరెడ్డి,వెంకటేశ్వర్‌రెడ్డి షఫీ ఉల్లా, ప్రభాకర్ సుధాకర్ మురళి, ఆనంద్ రావు, శోభారాణి, సురేష్, ఇస్మాయిల్, వినోదచారి, సిబ్బంది శోభ, లావణ్య, రవి, కమాల్,సమీర్, హెచ్‌డిఎఫ్‌సీ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్స్ పంపిణీ చేస్తున్న న్యాయ మూర్తులు

మీనాక్షి నటరాజన్‌ని గాంధీ భవన్లో కలిసిన మోహన్ రావు

గద్వాల, ఏప్రిల్ 20,ప్రభాతవార్త: 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం జోగుళాంబ గద్వాల జిల్లా నేత కె.మోహన్‌రావు ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను గాంధీ భవన్‌లో కలిసి గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి వినతిపత్రం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల హామీతో 2014 సంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. 10 సంల తర్వాత తెలంగాణలో తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ లో ఏర్పడినదన్నారు. నడిగడ్డ ప్రాంతంలో బి.ఆర్.ఎస్. పార్టిపై గెలిచిన శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అభివృద్ధి అంశం వారి స్వంత లాభమైనదన్నారు. నడిగడ్డలో సంస్థాగత వ్యవహారాలు అభివృద్ధి దిశలో కార్యక్రమాలు సమగ్ర వివరాలు ముఖ్యంగా పార్టి ఫిరాయింపుదారుల ద్వారా పార్టీ నష్టపోతున్నదని ఆమెకు తెలిపినట్టు తెలిపారు. రోజు,రోజుకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయని, భవిష్యత్తులో పార్టీకి నష్టపరిచే దిశగా పరిస్థితి వున్నదన్నారు. వెంటనే పార్టీకి అంకితమైన కార్యకర్తలకు, నాయకులకు, న్యాయం చేయాలని గుర్తింపు ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఇచ్చట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జితో తక్షణమే సంప్రదించాలని వినతిపత్రంలో సవినయంగా సమర్పించగా, ఏఐసిసి పార్టీ తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

గాంధీభవన్ లో మీనాక్షి నటరాజ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చిన మోహన్ రావు

ఆరేపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆత్మకూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో రేచింతల సింగిల్ విండో పరిధి ద్వారా రైతులకు అందుబాటులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం రేచింతల సహకార సంఘం అధ్యక్షుడు లక్ష్మికాంత్ రెడ్డి ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఎక్కడికక్కడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రైతులు దళారీలకు కాకుండా ప్రభుత్వానికే మరి ధాన్యాన్ని విక్రయించి నాణ్యమైన ధరతో పాటుగా బోనస్ను కూడా అందుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ, డిస్ట్రిబ్యూటరీ ఆరు కాలువ ద్వారా పండించిన వరి ధాన్యాన్ని రైతులు తమకు అందుబాటులో ఉండే విధంగా ఆరేపల్లి గ్రామంలో మరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించిన అధికార యంత్రాంగం వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లుగా వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా మఖ్తుల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తులసిరాజు యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఘనంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుక

ఇటిక్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : అలంపూర్ నియోజకవర్గానికి 2 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన డా.వి.ఎం అబ్రహం జన్మదినం సందర్భంగా ఆదివారం కర్నూలు పట్టణంలోని ఆయన నివాసంలో వడ్డేపల్లి మండలం మాజీ జెడ్పిటిసి కాశపోగు రాజు, పుటాన్ దొడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అబ్రహంకు నాయకులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అల్లంపూర్ నియోజకవర్గంలో 50 సంవత్సరాల పాటు జరగని అభివృద్ధిని మాజీ ఎమ్మెల్యే అబ్రహం 2009, 2018లో 2 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి దాదాపు వెయ్యి కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన చరిత్ర ఆయనకు దక్కుతుందని అలాగే అల్లంపూర్ నియోజకవర్గ ప్రజలలో డా. అబ్రహం చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాసు, సోలన్న, సుంకన్న, జమ్మన్న, ఆంజనేయులు, తిమ్మప్ప, శేఖర్, ప్రసంగి, బాలు, లక్ష్మణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు..



మాజీ ఎమ్మెల్యే అబ్రహంతో నాయకులు అభిమానులు

బీచుపల్లి గురుకుల పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు

ఇటిక్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని బీచుపల్లి గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన ఆకేపోగు భరత్ రాజన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇదే పాఠశాలలో 2011 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన వారి తోటి స్నేహితులు కలిసి రూ. 70 వేల విలువ గల సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తోటి స్నేహితుడు జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో జ్ఞాపకాలు ఉండాలనే ఆశయంతో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు స్నేహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటుచేసిన 2011 బ్యాచ్ విద్యార్థులు

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ

క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన పాస్టర్. క్రైస్తవులు

ఇటిక్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని తెల్లవారుజామున వీధుల గుండా గ్రామాల చర్చిల పాస్టర్లు, క్రైస్తవులు క్యాండిల్ ర్యాలీలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక రక్షకుడైన ఏసుక్రీస్తు మనుషులందరి పాపాల నిమిత్తం సిలువ వేయబడి సమాధి చేయబడి మూడో రోజున తిరిగి లేచిన దినము అని ఏసుక్రీస్తు పునరుద్ధానం గురించి సందేశం ఇచ్చారు.

శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి వితరణ



స్వామివారికి వెండిని బహూకరిస్తున్న దృశ్యం

మల్దకల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రాయచూరు జిల్లా మటుమారి గ్రామానికి చెందిన కీ॥లు వెంకట్రావు కులకర్ణి జ్ఞాపకార్థం ఆయన సతీమణి వినోదా భాయ్ వారి కుమారులు 250 గ్రాముల వెండిని స్వామివారికి బహూకరించారు. ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈఒ సత్యాచంద్రారెడ్డికి అందజేశారు. అనంతరం వారికి స్వామివారి శేష వస్త్రము బహుకరించారు.

వెన్నెల రెస్టారెంట్, బ్యాంకెట్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

వెన్నెల రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల, ఏప్రిల్ 20,ప్రభాతవార్త: ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని భీమ్‌నగర్‌లో వెన్నెల రెస్టారెంట్ బ్యాంకెట్ హాల్‌ను ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే హోటల్‌ను పరిశీలించారు. హోటల్ యజమాని ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నాయకులతో కలిసి నూతన హోటల్లో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి, శ్రీను, పూడూరు కృష్ణ, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామాంజనేయులు, నరేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ గోడపత్రిక విడుదల

గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

మద్దూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ఈనెల 27వ తేదీ రోజు వరంగల్లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా మద్దూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం షా గార్డెన్లో పార్టీ గోడపత్రికను మండల పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండలం నుంచి వరంగల్ సభకు భారీ ఎత్తున కార్యకర్తలు బయలుదేరి రావాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ టౌన్ ప్రెసిడెంట్ మహేందర్, విటల్, ఎమ్మెన్ నరసింహ, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, కృష్ణ, హబీబ్, మాజీ వార్డ్ మెంబర్ వీరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

టియుడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు

విరహత్ అలీకి ఘన స్వాగతం పలికిన పాత్రికేయులు

కల్వకుర్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ జిల్లా సోమశిలలో టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే సమావేశానికి వెళ్తున్న సందర్భంగా కల్వకుర్తి పట్టణ సమీపంలో రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులకు కల్వకుర్తి జర్నలిస్టులు, సీనియర్ పాత్రికేయులు బచ్చు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు గోళి సుదర్శన రెడ్డిల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ త్వరలోనే జర్నలిస్టుల సమస్యలన్ని దశలవారీగా పరిష్కారమవుతాయని, దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ కలిసి మాట్లాడరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, జాతీయ నాయకులు నరేందర్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ ,నాగనూరు శేఖర్‌లకు స్వాగతం పలికి తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి టీయూడబ్ల్యూజే ఐజేయు కల్వకుర్తి, వెల్దండ, ఊర్కొండ మండలాల టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘం పాత్రికేయులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గానికి స్వాగతం పలుకుతున్న పాత్రికేయులు

ఘనంగా అగ్నిమాపక ముగింపు వారోత్సవాలు

ఆత్మకూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గతవారం రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించినటువంటి అగ్నిమాపక నిరోధక వారోత్సవాలు ఆదివారం మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ప్రత్యేక స్థానం ఏర్పాటుచేసి పట్టణ ప్రజలతో పాటుగా వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి ప్రజలకు అగ్నిప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అగ్నిమాపక ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు వివరించారు. గతవారం రోజులుగా నిర్వహించినటువంటి అగ్నిమాపక వారోత్సవాలకు మండలంలోని కాకుండా వివిధ గ్రామాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తమకు సహాయ సహకారాలు అందించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు సంజీవరెడ్డి ,భీమేశ్వర్ రెడ్డి ,నరసింహారెడ్డి తదితరుల తో పాటుగా పలువురు ప్రజలు పాల్గొన్నారు.

పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

బిజినేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: పూలే, అంబేద్కర్ ఆశయాలను ప్రతి పల్లె పల్లెకు, ప్రతి గడపకు చేర్చడం కోసం కృషి చేద్దామని పూలే అంబేద్కర్ జాతర కమిటీ గౌరవ అధ్యక్షులు అంతటి రాజేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మత్స్య సహకార సంఘ భవనంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 22న జిల్లా కేంద్రంలోని జడ్పీ పాఠశాల మైదానంలో లో జరగబోయే పూలే అంబేద్కర్ జాతర సభకు దళిత బహుజన మైనార్టీ ప్రజలు వేల సంఖ్యలో హాజరుకావాలని కోరారు. మహనీయులను స్మరించుకుంటూ వాళ్ళ ఆశయాల కొనసాగింపుగా వాళ్ల ఆలోచన విధానాలను నలుమూలల నుండి అన్ని కులాలకు అతీతంగా పూలే అంబేద్కర్ జాతర నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో మత్స్య సహకార సంఘం జిల్లా నాయకులు తుమ్మల అల్లోజీ, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, వంగ రామన్ గౌడ్, జాతర కమిటీ అధ్యక్షులు చిన్నపాగ శివయ్య,ఉపాధ్యక్షులు యండి గఫూర్,జిల్లా సహాయ కార్యదర్శి విజయకాంత్, ఎండీ అజీమ్ గంగన మోని శివ, సత్యనారాయణ మస్కూరి బంగారయ్య బాలయ్య ,బాలస్వామి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

పానుగల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారు చిన్నపాగ పార్వతమ్మకు మంజూరైన సీఎం సహాయ నిధి రూ.42,500 చెక్కును ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్‌లు బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితురాలు అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స నిమిత్తం దరఖాస్తు చేసుకోగా చెక్కు మంజూరు కావడం జరిగింది అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య సాగర్ కాంగ్రెస్ నాయకులు రమేష్ రాజు, హేమవర్ధన్ శ్యామ్ గౌడ్ కుర్మయ్య ,ఆశన్న ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కబడ్డీ

అసోసియేషన్ కార్యదర్శిగా వీపనగండ్ల నివాసి

వీపనగండ్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : వీపనగండ్ల గ్రామానికి చెందిన వనపర్తి జిల్లా కబడి అసోసియేషన్ నూతన కార్యదర్శిగా మండ్ల కురుమయ్య నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కబడ్డీ అసోసియేషన్ అధికారులు తెలిపారు. అయితే ఇతను ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా పని చేస్తున్నారు. పెబ్బేరులో ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఈయన విధులు నిర్వహిస్తున్నారు. ఈయన ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో స్పోర్ట్స్ కబడ్డీ సంబంధించినటువంటి క్రీడలలో రాష్ట్రస్థాయిలోనే విద్యార్థులకు గుర్తింపును ఇచ్చే విధంగా క్రీడలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసి అనేక మందిని ఈయన ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనకు సన్మానం చేసి ఆయన సేవలను తెలియజేశారు. ఈ సందర్భంగా కురుమయ్య మాట్లాడుతూ తనపై పై అధికారులు నమ్మకం ఉంచి వనపర్తి జిల్లా కబడి అసోసియేషన్ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు ఆయన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత పవిత్రమైనది

ఘనంగా సన్మానించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : శ్రీరంగపూర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌లో ప్రధాన ఉపాధ్యాయుడిగా పని చేసి పదవి విరమణ పొందిన విష్ణు వర్ధన్ రెడ్డి దంపతులను ఆదివారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైనదని విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెచ్చడాని కొనియాడారు. అనేక మంది విద్యార్థులను ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడ్డారని తెలిపారు. వీరిని ఇతర ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సన్మాన కార్యక్రమంలో ఎంఈఒ శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, ఏసేపు, జయంతరెడ్డి, నంది హిల్స్ కాలనీ వాసులు పోల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

కల్వకుర్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలో ఈస్టర్ వేడుకలను ఆదివారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే రోజు సిల్వర్ త్యాగ మరణం పొందిన మహోన్నతుడైన ఏసు క్రీస్తు మూడవరోజు ఆదివారం సజీవుడై లేచిన రోజే ఈస్టర్ పర్వదినమని ఎంబి వార్కంటిన్ మెమోరియల్ చర్చ్ రెవరెండ్ జే బి.రాజు అన్నారు. పాపుల రక్షణార్థం ఏసుక్రీస్తు శిలువ మోసి తన రక్తాన్ని చిందించి ఈ లోకాన్ని శుద్ధి చేసేందుకు రక్షణగా నిలిచారన్నారు. ఏసుక్రీస్తు ముప్పై మూడున్నర ఏండ్లు ఈ లోకంలో మనుషుల మధ్య జీవించి, అనేక మహిమలు అద్భుతాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి చైర్మన్ జోహాన్న విల్సన్, వైస్ చైర్మన్ స్టీవెన్ సన్, సెక్రటరీ రామస్వామి, జాయింట్ సెక్రటరీ, జగదీష్, ఇజ్రాయిల్, సురేష్ బాబు, జ్యోతి పాస్టర్ అమ్మ, యూత్ సభ్యులు నేరటి రవి, జ్యోతి ప్రసాద్, నందు, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

అమిస్తాపూర్‌లో కాంగ్రెస్

జైభీం, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమం

భూత్పూర్,ఏప్రిల్ 20,ప్రభాతవార్త : భూత్పూర్ మున్సిపాలిటీలోని అమిస్తాపూర్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆదివారం జై భీం,జై బాపు,జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ తెలిపారు.గత ప్రభుత్వంలో నాయకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి వారి సంక్షేమాన్ని మాత్రమే చూసుకున్నారని నవీన్‌గౌడ్ విమర్శించారు.భూత్పూర్ మున్సిపాలిటీలో జరిగిన అవినీతి,అక్రమాలు,అవకతవకలను పూర్తిగా అధ్యయనం చేసి త్వరలో అవినీతి చిట్టాను,నివేదికను బయటపెడతానని నవీన్‌గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,చెన్నమ్మ,కోరె పవన్, శివరాములు,నిమ్మల సాయిరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వీపనగండ్ల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని కల్వరాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 విద్యా సంవత్సర విద్యార్థుల ఆత్మీయంగా సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం ఆదివారం నిర్వహించిన ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని తమ పాఠశాల సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు ఆత్మీయంగా శాలువా కప్పి సన్మానించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు నేర్పిన క్రమశిక్షణతో ఉంటూ జీవితంలో మేమందరం వివిధ రంగంలో స్థిరపడ్డామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గత స్మృతులను గుర్తుచేసుకొని ఆనందంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.

ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

-విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు, చెట్లు ఈదురుగాలులకు నేల రాలిన మామిడి...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లాలో పలు చోట్ల ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. తాడూరు మండలం పర్వతాయపల్లి, కుమ్మెర తదితర గ్రామాలలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో పెద్ద ఎత్తున చెట్లు నేల కూలినవి. రోడ్లు కల్లాలపై ఆరబోసిన మొక్కజొన్న వర్షం ధాటికి కొట్టుకుపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో హోల్డింగ్లు కూలి పడ్డాయి. విద్యుత్ స్తంభాలు తెగి పడడంతో ఆదివారం రాత్రి వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడి విద్యుత్ సమస్య నెలకొంది. రేకుల షెడ్లు సపారాలు నీలమట్టమయ్యాయి. పెద్ద సంఖ్యలో మామిడి తోటలకు నష్టం వాటిల్లింది. తాడూరు,నాగర్‌కర్నూల్ మండలాలతో పాటు తెల్కపల్లి తదితర మండలాలలో భారీ వర్షాలు కురిశాయి. కోత దశకు వచ్చిన మామిడికాయలు భారీ ఈదురుగాలి కారణంగా కాయలు నేల రాలాయి. వర్షంకారణంగా జరిగిన పూర్తిస్థాయి నష్టం గురించి అధికారికంగా తెలియాల్సి ఉంది.

నేలరాలిన మామిడి

వర్షానికి కొట్టుకొని పోతున్న ధాన్యం

కల్వరి కొండ అభివృద్ధి బాధ్యత నాది

ఈస్టర్ పండుగను మీ అందరితో కలిసి జరుపుకోవడం

ఆనందంగా ఉంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో ఏప్రిల్ 20 ప్రభాతవార్త: కల్వరీ కొండను దశలవారీగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈస్టర్ పండుగను మీ అందరితో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని కల్వరికొండపైన జరిగిన ఈస్టర్ సూర్యోదయ ఆరాధనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భగవంతుని తత్వాన్ని మనం అర్థం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన పెద్దలు చెప్పిన సువార్త లోని విషయాలు మనసుకు హత్తుకున్నాయన్నారు. ప్రేమించు, క్షమించు, క్రిస్టియన్ ను అనుసరించు అనే మూడు ప్రధాన సూత్రాల తోటి ఈ రోజు కోట్లాది మంది ప్రజలు జరుపుకునే పర్వదినం ఈస్టర్ పండుగ అని ఆయన చెప్పారు. క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలి అని ఆయన ఆకాంక్షించారు. అనంతరం 10.72 లక్షల జనరల్ ఫండ్ ద్వారా నిర్మించిన సిసి రోడ్ ను మరియు వాటర్ ట్యాంక్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు సిజె బెనహోర్, చిన్న రాజు, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శామ్యూల్ దాసరి, జాజిమొగ్గ నరసింహులు, ఫాస్టర్ చైర్మన్ వరప్రసాద్, జాకబ్, ఎమ్మాన్యుల్ రాజు, స్టీఫెన్, టైటస్ రాజేంద్ర, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈస్టర్ వేడుకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హోరాహోరీగా కొనసాగిన జిల్లా స్థాయి బండలాగుడు పోటీలు

లింగాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని లింగాల మండల కేంద్రంలోని ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సేద్యపు ఎద్దుల జిల్లాస్థాయి బండలాగుడు పోటీలు నిర్వాహకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసేద్యపు ఎద్దులబండలాగుడు పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. జిల్లాలోని వివిధ మండలాల నుంచి 11జతల సేద్యపుఎద్దులు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.ఈపోటీలను తిలకించాడానికి వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ పోటీల్లో లింగాలకు చెందిన బైకానీ మహేష్ ఎద్దుల జతకు ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి తాండూరు,వెల్టూరు గ్రామాలకు దశరథం, జశ్వంత్ ఎద్దుల జతకు రూ.20 వేలు, మూడో బహుమతి గంట్రావుపల్లి గ్రామానికి పర్వతాలు ఎద్దుల జతకు రూ.10 వేలు, నాల్గవ బహుమతి పూజారి బాలస్వామి, ఖాసీంలకు ఎద్దుల జతకు రూ. 5 వేలు, ఐదవ బహుమతి ఆవుసలికుంట గ్రామానికి చెందిన పుట్ట శివ ఎద్దుల జతకు రూ.4వేలు నగదుబహుమతి అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్ రావు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యత నిస్తూ పశుసంపదను పెంపొందించడానికి ఈ పోటీలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాజీసింగిల్ విండో చైర్మన్ కొండల్ రావు, కురువ శ్రీశైలం, అమ్యతా రెడ్డి, జగదీష్, యాసాని వెంకటస్వామి, రాజు నాయక్, కిషన్ నాయక్, వీరాస్వామి ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు భాస్కర్, ఇందిరమ్మ, నందిని తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్ రావు

అగ్ని ప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి క్రైమ్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త : తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డెఫెన్సీ ఆధ్వర్యంలో చేపట్టే అగ్నిమాపక వారోత్సవాలు జిల్లాలో ఊపందుకున్నాయి. ఏప్రిల్ 14 నుంచి మొదలైన అగ్నిమాపక వారోత్సవాలలో జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలిలో ప్రయాణికులకు, ప్రజలకు, వాణిజ్య వ్యాపారులకు, కార్పొరేట్ హాస్పిటల్స్, కార్పొరేట్ స్కూల్స్ వంటి సంస్థలలో అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కార్పొరేట్ స్కూల్ నారాయణ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అగ్ని ప్రమాదంలో చిక్కినప్పుడు ఎలా రిస్క్యూ చేయాలో,ఎల్పిజి గ్యాస్ లీక్ అయినప్పుడు పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ కాలి దగ్ధమైనప్పుడు ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా జాగ్రత్తగా చేపట్టాలని అవగాహన కల్పించారు. అనంతరం అగ్నిమాపక వాహనాలను అగ్నిమాపక కేంద్రం నుండి వనపర్తిలోని ప్రధాన రహదారుల వెంట రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన వాట్ కల్పించారు. కార్యక్రమంలో ఫైర్ సేఫ్టీ అధికారులు శ్రీనివాసులు, కురుమయ్య, బాలకొండ, శివ, బుచ్చిబాబు, జయపాల్‌రెడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సేఫ్టీ సిబ్బంది

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

డిసీసీబి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి

పానుగల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని డిసీసీబి ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లాగ్రంథాలయ సంస్థచైర్మన్ గోవర్ధన్‌సాగర్‌లు అన్నారు. ఆదివారం మండలపరిధిలోని దవాజిపల్లి మహమ్మదాపూర్,బుసిరెడ్డిపల్లి ,కేతేపల్లి,తెల్లరాళ్లపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పండించిన ధాన్యాన్ని దళారుల చేతిలో పడి మోసపోకుండా ఉండేందుకే మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పండించిన సన్న ధాన్యాన్నికి కూడా రూ.500 వందలు బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి మద్దతుధరతో పాటు బోనస్ పొందాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ బాలయ్య, డైరెక్టర్ సాయి, ప్రసాద్‌గౌడ్,మాజీఎంపీపీ వెంకటేష్‌నాయుడు,మాజీ జెడ్పిటిసి రవికుమార్, సింగిల్ వింటూ మాజీ వైస్ చైర్మన్ ముంత భాస్కర్, యాదవ్ మాజీసర్పంచ్ వెంకటయ్యాదవ్,కాంగ్రెస్‌మండలపార్టీఅధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు రాము యాదవ్, బ్రహ్మయ్య, పుల్లారావు, విండోసీఈఒ భాస్కర్‌గౌడ్,సిబ్బంది మాధవరావు,రాఘవేందర్ రెడ్డి, వేణు గౌడ్, అమీర్ ,భరత్ కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి

రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

కల్వకుర్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని, ఎవరెన్ని కుయుక్తులు పన్నిన వారి ఆటలు సాగనీయమని వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయకులు అన్నారు. వెల్దండ మండలంలోని రాచూరు గ్రామంలో ఏఐసీసీ పిలుపుమేరకు ఆదివారం జై బాపు- జై భీమ్- జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం మత కుల ప్రాంత వర్ణభేదాలతో ప్రజల్లో అశాంతిని చెలరేపి అభివృద్ధిని ఆటకెక్కిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనఅందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు తక్కల్లపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ యాదయ్య, రాములు, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేష్, ఎర్ర శ్రీను ముదిరాజ్, ముదిగొండ రమేష్ సతీష్, రాణి తదితరులు ఉన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

లింగాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టం రక్షణ సమితి 2005, నిర్వాహకులు కొర్ర కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరం జడ్చర్ల ఏరియా హాస్పిటల్ వైద్యులచే వైద్య సేవలందించారు. ఉచిత వైద్య శిబిరానికి నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగపురం రాజేందర్ హాజరయ్యారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలకు వైద్య సేవలందించి, ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగపురం రాజేందర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, కార్యదర్శి వగిడిమర్రి యాదగిరి, కోశాధికారి జి.ఆనంద్, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, శ్రీకాంత్ గుప్తా డాక్టర్లు బాలు, జిలాని, హిదిరిస్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం రద్దు

గద్వాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లాలో ఈ నెల 29 వరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి నేడు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బంది పడకూడదని తెలియజేశారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మక్తల్ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గం గుడిగండ్ల గ్రామంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాతో పాటు ఇక్కడున్నటువంటి నాయకులు రాజకీయంగా పదవులు పొందుతున్నామంటే దానికి కారణం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం అని అంతటి మహనీయుని ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఆచరించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ లక్ష్మి నారాయణ తెలుగులో ప్రచురించిన భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఎమ్మెల్యేకి అందించడం జరిగింది. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల నాయకులు కార్యకర్తలు, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహగౌడ్, గొలపల్లి నారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉద్యోగి మృతి

పానుగల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని మ హిళా సమాఖ్య భవనంలో గత కొన్ని సంవత్సరా

చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 20: షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బీఆర్ఎస్ నాయకుడు కొండె మల్లేష్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ మానవత్వాన్ని చాటే సేవా మార్గం చలివేంద్రం ఏర్పాటు అని, అన్ని వర్గాల ప్రజలు తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. వేసవిలో పాదచారులకు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కానుగు అనంతయ్య, నాయకులు చెట్ల జంగయ్య, రంగంపల్లి ఆంజనేయులు, మంగ శ్రీశైలం,పిట్టలమల్లేష్,జర్పులసుధాకర్, రాజు, నరేష్ పాల్గొన్నారు.

భూ పోరాటంలో 100వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

శంకర్‌పల్లి, ఏప్రిల్20,ప్రభాతవార్త: అక్రమంగా కబ్జా చేసిన తమ భూములు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ కొండకల్ తండావాసులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలుఆదివారంతో 100వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షల్లో కూర్చున్న పలువురు గిరిజనులు మాట్లాడుతూ.. నిరుపేదలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, అధికారులు కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ తమ భూములను కట్టబెట్టారని, న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి తమ భూములు తిరిగి ఇప్పించాలన్నారు. గత మూడు నెలలుగా ఎండ వాన చలిని లెక్కలు చేయకుండా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

బాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

షాద్‌నగర్,ప్రభాతవార్త,ఏప్రిల్20: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో సుదీర్ఘకాలం ప్రజాసేవలో తరించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆద్యుడని అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండలం రామేశ్వరం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పెద్దఎత్తున అర్చన, అభిషేకం, పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో దేవాలయంలో చంద్రబాబు పేరిట ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ చంద్రబాబు జీవితంలో దాదాపు 47 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారని, సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన 28 ఏళ్లకే తొలిసారి ఎమ్మెల్యే అయ్యారన్నారు. సుధీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు పాలనలో తన ప్రత్యేకత చాటుకున్నారని, రైతు బజార్లు, జన్మభూమి, ఈసేవ, ఇంటర్‌లో మూడు ప్రశ్నాపత్రాల విధానం, ఇంజనీరింగ్ కాలేజీల పెంపు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, ఇలా ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. తుఫాన్లు, విపత్తుల వేళ సీఎం హోదాలో క్షేత్రస్థాయిలో మకాం వేసి పరిస్థితులు చక్కదిద్దిన తీరు ఆయన పాలనాదక్షతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, బూర్గుల కుమార్ గౌడ్, అనంతయ్య, భాస్కర్ గౌడ్, యాదగిరి, శంకరయ్య, మేడిగ శ్రీనివాస్, జనార్థన్, శ్రీను, బక్కని జగన్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

తలకొండపల్లి ఏప్రిల్20,ప్రభాత వార్త,

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియా మరియు రాహుల్ గాంధీ ల పేర్లు అప్రజాస్వామికంగా చార్జిషీట్లో చేర్చారన్న నేపథ్యంలో ఈ రోజు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో నరేంద్ర మోడీ అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్ తలకొండపల్లి పట్టణ అధ్యక్షులు రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ మండల ఉపాధ్యక్షులు రమేష్ నాయక్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీను సురేష్ పురుషోత్తం అంజి సురేష్. పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

షాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్న సోలిపేట, పెద్ద సోలిపేట, చందనవెల్లి గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ కోటేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా 11 కేవీ చందనవెల్లి ఫీడర్, 11 కేవీ సోలిపేట ఫీడర్లకు దగ్గరగా ఉన్న చెట్ల తొలగింపు కార్యక్రమంలో బాగంగా ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి వ్యక్తి అధికారులకు సహకరించాలని కోరారు.

పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మోహన్‌రెడ్డిని పార్టీలోకి అహ్వానిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్ మల్లారి మోహన్‌రెడ్డితో పాటు తన అనుచరులు సమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేశారు. బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్లారి మోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి ,రాములు,వెంకట్‌స్వామి,మల్‌రెడ్డి,ప్రతాప్‌రెడ్డి,గోపాల్,అంజిరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,శ్రీకాంత్‌లతోపాటు మరికొంత మందికి చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ కండువాను కప్పారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పార్టీని మరింతబ లోపేతంకోసంప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయా లన్నారు. రానున్న ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలకు తప్పని వెతలు

ఇబ్బందులు పడుతున్న రైతులు
పట్టించుకోని ఉన్నతాధికారులు,పాలకులు

జిల్లేడుచౌదరిగూడ,ఏప్రిల్20,ప్రభాతవార్త:ప్రభుత్వంరైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఆదేశాలు జారి చేస్తుంది. కాని కింది స్థాయిఅధికారులు పభుత్వ ఆదేశాలను బెతరాబ్‌చేస్తు విధులు నిర్వహిస్తున్నారు. వారి ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. నిరంతరం విద్యుత్ కోతలువిదిస్తు రైతలను, ప్రజలను ఎన్నోఇబ్బందులకుగురిచేస్తున్నారు. జిల్లెడుచౌదరిగూడమండలంలో తుమ్మలపల్లి, ఎదిరా, చౌదరిగూడ, వీరన్నపేట గ్రామాలలో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం రైతులకు, గృహ వినియోగ దారులకు విద్యుత్‌ను సరఫర చేస్తుంది. కాని ఇక్కడ పని చేసే అధికారులు సిబ్బంది తమ ఇష్టానుసారగం వ్యవహరిస్తు ప్రతి రోజు విద్యుత్ కోతలువిధి స్తున్నారు.ప్రతిరోజువందలసంఖ్యలోవిద్యుత్‌అంతరాయం ఏర్పడుతున్న సంబంధిత అధికారులుమాత్రం నిమ్మకు నిరెక్కనట్లు వ్యవహ రిస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు

ప్రస్తుతం ఎండలు ఎక్కువ కావడం వల్లన రైతుల వద్ద గల బోరు బావులలో నీటి మట్టం చాల వరకు తగ్గిపోయింది. అయితే ఉన్న నీటినితో తమ పంట పొలాలకు బోరుబావుల నుంచి మోటారు సహాయంతో నీటిని పాలబెడుతారు. ప్రతిరోజువిద్యుత్‌అంతరాయంఏర్పడడంవల్లనపంటలు మొత్తందెబ్బ తింటున్నా యని వాపోతున్నారు. విద్యుత్ సరఫర సరిగ్గా లేకపోవడం వల్లన పంటలకు నీటిని అందించలేకపోతున్నామనిఆవేదనవ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాల

యలు పెట్టుబడిపెట్టి అప్పులపాలవుతున్నామనిఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులువిద్యుత్ అంతరాయంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతన్న సంబంధిత ఉన్నతాధికారులు కాని పాలకులు కాని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మండల వాసులు అంటున్నారు. రైతే రాజు,, రైతు దేశానికి వెన్నెముక అని ప్రసంగాలు చేస్తారు కాని వారి సమస్యలను తీర్చే వారే కరువయ్యారని అంటున్నారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండ నాణ్యమైన విద్యుత్‌ను సరఫర చేసే విదంగా చూడాలని కోరుతున్నారు.

సామాజిక సేవలు అవసరం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త,ఏప్రిల్ 20: షాద్‌నగర్ పట్టణంలోని 9వ వార్డులోని మల్లికార్జున కాలనీ పార్కులో కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు ఇంచార్జి గోద మాధవులు యాదవ్ ప్రజలు కూర్చునేందుకు వీలుగా బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మాధవులు యాదవ్‌ను అభినందించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు ప్రజల అవసరాలకోసంమాధవులుఎలాంటిసేవాకార్యక్రమం చేపట్టడం అభినందనీయ మని అన్నారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి వార్డు ప్రజలకు అందుబాటులోఉండాలని తెలిపారు.అదేవిధంగా వార్డు ప్రజలు కూడా మాధవులుకుఅన్నివిధాలసహకారం అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్‌కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు తెలిపిన పలు సమస్యలను పరిష్కరించి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. కాలనీకి చెందిన పలువురు వయో వృద్ధులను ఎమ్మెల్యే శంకర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమానపాటి ప్రదీప్ కుమార్, మంగులాల్ నాయక్, కృష్ణారెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, కెకె కృష్ణ, కుప్పునూరు ప్రవీణ్, జయప్రకాష్, మాణిక్యం, ఆకుల వీరేశం, గంగనమోని సత్తయ్య, వెంకటేష్ యాదవ్, శ్రావణ్, శ్రీకాంత్, షాబాద్ మల్లేష్, పాండు, చౌదూరు మాధవరెడ్డి, విజేందర్ రెడ్డి, గుర్రంపల్లి మల్లేష్, ఆగిరి శ్రీనివాస్, పురుషోత్తం, విద్యాల జగనన, లాలాపేట మధుసూదన్ రెడ్డి, ఎల్లంపల్లి రాజు, ఫొటో స్టూడియో వెంకటేష్, ప్రతాప్ రెడ్డి,రమేష్,టైలర్ రాము, బోయ ఆంజనేయులు, గణేష్ పాల్గొన్నారు.

మెథోడిస్ట్ సంఘాల్లో ఘనంగా ఈస్టర్ వేడుకలు

పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవులు,

మొయినాబాద్,ఏప్రిల్ 20,ప్రభాతవార్త : పునరుత్థానుడు యేసుక్రీస్తు మానవాళికోసంసిలువలో మరణించి లేచేను, మొయినాబాద్ మున్సిపాలిటిలోని ఎన్కేపల్లి, సురంగల్‌లో ఘణంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించారు, సుర్యోదయం ఆరాధన లో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు, ఎన్కేపల్లి మెథోడిస్ట్ పాస్టర్ విమల్ దేవిడ్, ఈస్టర్ సందర్భంగా క్రీస్తును గూర్చిన ఉపదేశం చేశారు, ఆయన పునరుత్థానుడాయనే, మానవాళి కోరకు, ఆయన ఎంతో ప్రేమను పంచి, వారి కోసం సిలువలో మరణించాడని, ఆయనే తిరిగి మూడవ దినమున లేచి, నేనే మార్గము, నేనే సత్యము, నేనే జీవము అని ప్రజలకు బోధించి, నా ద్వార తప్పా తండ్రి యోద్దకు ఏవరు రాలేరని, నా నామమందు నమ్మి బాప్తీసము పొందిన వారికి పరలోకములో చోటు ఉంటుందని యేసుక్రీస్తు చెప్పిన మాటలను గుర్తుచేశారు, ఈస్టర్ పర్వదినాన్ని మాత్రమే కాదని ప్రతి దినము క్రీస్తును ఎరిగినవారు, ప్రతి ఘడియా, ప్రతి క్షణం పర్వదినంలా జరపుకోవాలన్నారు.

ఎందుకంటే ఆయన లోకమును ఎంతో ప్రేమించాడని, యేసుక్రీస్తు అంత ప్రేమ ఈ మానవాళి పై ఎవరు చూపించలేదన్నారు, ఈ కార్యాక్రమంలో సంఘ సభ్యులు చిట్టిబాబు, ప్రకాష్, సిఎచ్ జయరాజు, సిఎచ్ రవిందర్, జయకర్, ఎం. సంజీవ, చేవెళ్ళ జయరత్నం, ప్రభుచరణ్, ప్రవీణ్, సిఎచ్, అనీల్, డప్పు రాజు, కుమార్, విజేందర్ ఎం, వవిజెందర్, యం. రాజేష్, రాజేందర్, బాబు, సురేష్, లడ్డు, ప్రవీణ్, సాంసన్, రాము, పద్మారావు, రాములు, జాన్ తధితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మున్సిపాలిటిలోని సురంగల్ అబ్రహామ్ వల్లబదాస్ మెమోరియల్ మోథోడిస్ట్ సంఘం సిలువగుట్ట పై ఈస్టర్ ఆరాధనను ఘణంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పాస్టర్ డ్యాని దర్మరాజ్ బైబిల్ వాక్యం ప్రసంగించారు, మనుషుల పాపములను బట్టి, దేవుడికి దూరమైన

మున్సిపాలిటిలోని యేన్కెపల్లి గ్రామ మోథోడిస్ట్ సంఘం ఘనంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించారు.

మనషులను దేవుని వద్దకు నడిపించుటకు, యేసుక్రీస్తు ఈ లోకంలో మానవ జన్మనెత్తి, మన పాపముల కోరకు ఆయన సిలువలో మరణించాడని, యేసుక్రీస్తు తిరిగి పునరుత్థానుడు సమాధిని గెలిచి మానవాళికి రక్షణను దయచేసారన్నారు.

ఆయన చూపిన ప్రేమ, మార్గం, మన తోటి వారిపై చూపించాలని, ఉన్నదాంట్లో లేనివారికి సహాయం చేయాలని, ఇతరుల సొమ్మును ఆశించకుండా, దోంగిలించ కుండా ఉండాలని, నిన్నువలే ని పొరుగువారిని ప్రేమించాలని యేసుక్రీస్తు మాటలను గుర్తుచేశారు, ఈ కార్యాక్రమంలో కర్రోళ్ళ విజేయ్ కుమార్, ఎర్రోళ్ళ సన్ని, అనీల్, శ్రీధర్, రాజు, రిషికుమార్, కార్తిక్, సురంగల్ సంఘస్తులు, భక్తిశ్రద్దలతో ప్రార్థనలు ఆచరించారు.

స్వేచ్ఛ, సమానత్వం కోసం అంబేద్కర్ కృషి

బిజెపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:
దేశంలో ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం సోదరభావం పెంపొందించడానికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 210వ వారం నిత్యపూలమాళ కార్ య్రక్రమం నిర్వహించారు. పీబీఐ మేధ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో సబండ వర్గాలకు న్యాయం చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఇక వర్గం కోసం ఆలోచించలేదని అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచలోనే అత్యంత ధృడమైనదని ప్రజలకు ఓటుహక్కు. రిజర్వేషన్లు వచ్చాయని పేర్కొన్నారు. అనంతరం మహాత్మా బసవేశ్వర 891 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అరుణ్‌కుమార్ బసవేశ్వర జీవిత చరిత్రను తెలియజేశారు. ఈసందర్భంగా రాజ్యాంగపీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు,నాయకులు బండారు రాందాసు, పల్లె మధుసూధన్‌గౌడ్,

ఘట్‌కేసర్‌లో రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేస్తున్న మహిపాల్‌రెడ్డి

కె.సత్యం, అంజనేయులుగౌడ్, పడిగెం వీరేశం, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, సాయి నారాయణ, చెల్లకశ్రీధర్, డి.అభిమన్య, నర్సింగ్‌రావు, ఎం.అంజయ్య, ఎల్.రమేశ్‌యాదవ్, అనిల్‌గౌడ్,మహంకాళి,హర్షవర్దన్, గంగారాం, అంజయ్య, బాలనగర్ గణేశ్‌గౌడ్, కృష్ణంరాజు, విష్ణు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ ఎల్లమ్మల విగ్రహప్రతిష్టాపన

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 20, ప్రభాత వార్త:
పోచారంలోని పోచమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహా ప్రతిష్టాపన పూజలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి టి. హరిష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. పోచారం గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయాలను నూతనంగా నిర్మించి విగ్రహా ప్రతిష్టాపన పూజలుఆదివారంజరిగాయి.స్థానికబీఆర్ఎస్ నాయకులు బద్దం జగన్ మమతరెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రితో పాటు స్థానిక ఎమ్మెల్యేమల్లారెడ్డి పాల్గొని అమ్మవారి విగ్రహాప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి రాక సందర్భంగా ఆలయ పూజరులు శాలువా కప్పి సత్కరించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిహెచ్. భద్రారెడ్డి, ఫీర్జాదీగూడ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, మంద సంజీవరెడ్డి, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, నల్లవెల్లి శేఖర్, ఎస్. కొండల్ రెడ్డి, అబ్బవతి నర్సింహ, బొడ్డు నాగార్జున, బొక్కా



పోచమ్మ, రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్టాపన పూజలకు హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిష్‌రావు, ఎమ్మెల్యే మల్లారెడ్డి

ప్రవీణ్‌కుమార్‌కు సేవా రత్న, ప్రతిభారత్న అవార్డు

అవార్డును అందుకుంటున్న ప్రవీణ్‌కుమార్

జిల్లేడుచౌదరిగూడ,ఏప్రిల్20,ప్రభాతవార్త: జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గురుకుల పాఠశాల పీఈటి, హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటక్షన్ వికారాబాద్ జిల్లా మోటివేషనల్ స్పీకర్ ప్రవీణ్‌కుమార్‌కు సేవారత్నప్రతిభారత్న అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉమెన్ రైట్స్ పబ్లిక్ ప్రొటక్షన్ సర్వీస్ సేవారత్న ప్రతిభారత్న చీఫ్‌గెస్టు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా చేతుల మీదుగ అవార్డు తీసుకున్నట్లు ఆయన పెర్కొన్నారు. తమ సేవలను గుర్తించి అవార్డుకు ఎంపికచేసినందుకునేషనల్ సౌండేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి సత్యనారాయణ, జనగాం వెంకట్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

నందిగామ, ఏప్రిల్ 20 ,ప్రభాతవార : దైవం మానవ రూపంలో అన్నట్లు గా సమాజ సేవలో కల్వకోలు బ్రదర్స్ వికసించారు. ప్రచండ భవాని తాపానికి జనం అతలాకుతలమవుతున్న నేపథ్యంలోరంగాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కల్వకోలు సాయిలు గౌడ్ సత్యమ్మ తల్లిదండ్రుల వారి కుమారులు కల్వకోలు బ్రదర్స్ రంగాపూర్ బస్టాండ్ చౌరస్తా వద్ద ఆదివారం మధ్యాహ్నం చలివేంద్రం ఏర్పాటు చేశారు. సేవేమార్గంగా ఎంచుకొని చలివేంద్రంద్వారా ఎంతోమందిబాటసారులకుదాహార్తి తీరుస్తున్న దయా మయులు పలువురికి ఆదర్శంగా నిలిచారు. వేడుకల్లో కల్వకోలు సత్తయ్య అండ్‌సన్స్, నరసింహులు గౌడ్ అండ్ సన్స్,, శేఖర్‌గౌడ్ అండ్‌సన్స్ రంగాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్,ఆకుల జ్ఞానేశ్వర్, సవపేట్ రవీందర్ గౌడ్ మాజీ సర్పంచ్ రాజు నాయక్, రూప్ సింగ్, పాత్లావత్ శ్రీనునాయక్, తోటమహేందర్,ఆవుల ఆంజనేయులు, కల్వకోలు సురేష్,రాజు ఉన్నారు

కొందుర్గులో ఘనంగా మల్లన్న బోనాలు

కొందుర్గు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20 : మండల కేంద్రం శివారులో గల మల్లన్న స్వామి బోనాల పండగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఘనంగా బోనాలు సమర్పించి కళ్యాణం జరిపించార. ఆదివారం స్థానిక గాడిబావి హనుమాన్ దేవాలయం నుండి ముస్తాబు చేసిన బోనాలను మహిళలు తలపై ఎత్తుకొని ర్యాలీగా మల్లన్న దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు ముందు పోతురాజుల విన్యాసాలు గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బోనాలు సమర్పించిన అనంతరం దేవాలయ ప్రాంగణంలో మల్లన్నస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తనయుడు మురళీకృష్ణ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, కురుమ సంఘం నాయకులు పెద్ద లచ్చయ్య, టి.బుచ్చయ్య, ప్రేమ్‌కుమార్, శేఖర్, కటికం రమేష్, దయ్యాల యాదయ్య, డి.శ్రీశైలం, గ్రామ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

కొందుర్గు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20 : ఏసుప్రభు పునర్జనమ్మ దినోత్సవం సందర్భంగా ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదివారం ఉదయం క్రైస్తవులు చర్చిలో ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ శివారులో గల క్రీస్తు శిలువ వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. అక్కడి నుండి ర్యాలీగా క్రీస్తు పాటలు పాడుతూ మండల కేంద్రంలోని మెయిన్ బజారు ద్వారా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ సర్పంచ్ బండమీద పెంటయ్య, టి.రామచంద్రయ్య,తొండపల్లిదర్శన్, పూర్రారాజు, బిక్షపతి, సర్వ జంగయ్య, రామగల శ్యామ్, రాజ భూషణం, రత్నాకర్, సుందరయ్య, వీరాపురం నరసింహ్మ,నిరంజన్,బండమీదిప్రవీణ్,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త:
ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్ గురునాథ్‌రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మెన్ రాజేషెరెడ్డి,కాంగ్రేస్ మండల పార్టీఅధ్యక్షులునందారం ప్రశాంత్,పీసీసీ సభ్యులు ఎండీ. యూసుఫ్, పీఎసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త అన్నారు.ఆదివారం కొడంగల్ పట్టణంలో పీఎసీఎస్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్నివారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టడి పండించిన ధాన్యాన్ని మద్య దళారులను ఆశ్రయించి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని సూచించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.అనంతరం మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామంలోఏర్పాటుచేసినధాన్యంకొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంబించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర